




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

శుక్రవారం | 23 మే 2025

పేజీలు 8


- సూపర్-6 పథకాలను అమలు చేస్తాం
- కార్యకర్తల త్యాగాల ఫలితమే సార్వత్రిక ఎన్నికల విజయం
- చంద్రబాబును విమర్శించే అర్హత జగన్‌కు లేదు..
- కడప మహానాడును విజయవంతం చేద్దాం..మంత్రులు ఫరూక్,బీసీ జనార్ధన్‌రెడ్డి
- యుగ పురుషుడు నందమూరి తారక రామారావు
- అభివృద్ధి-సంక్షేమం సీఎం చంద్రబాబు లక్ష్యం..
- పార్టీకి నష్టం కలిగిస్తే ఉపేక్షించేది లేదు.. ఎంపి బైరెడ్డి శబరి
- నంద్యాలలో ఘనంగా జిల్లా మహానాడు

**నంద్యాల,మేజర్‌న్యూస్ బ్యూరో :** వైసీపీ ప్రభుత్వ హాయంలో తాకట్టు పెట్టేందుకు అప్పటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఏదీ విడిచి పెట్టలేదని మంత్రులు ఎన్‌ఎండీ ఫరూక్, బీసీ జనార్ధన్‌రెడ్డి ధ్వజమెత్తారు. చివరికి మద్యాన్ని తాకట్టు పెట్టి రూ.26 వేల కోట్లు అప్పు తెచ్చిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని అన్నారు. ఐదేళ్ళల్లో టీడీపీ మ్యానిఫెస్టోలో పొందుపరిచిన సూపర్ -6 పథకాలను అమలు చేస్తామన్నారు. కార్యకర్తల త్యాగాల ఫలితమే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించిందని అన్నారు. నంద్యాల టెక్కె మార్కెట్ యార్డులో గురువారం జిల్లా టీడీపీ మహానాడు అట్టహాసంగా జరిగింది. జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన మహానాడు సమావేశానికి మంత్రులు బీసీ, ఫరూక్‌లతో పాటు ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ, గౌరు చరిత,

మిగతా 2లో

## మద్యాన్ని తాకట్టు పెట్టిన ఘనుడు


# జగన్




టీడీపీ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం, ఎన్‌టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** బడుగు, బలహీన వర్గాలకు తెలుగు దేశం పార్టీ అండగా ఉందని, కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధికి టిడిపి ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టుల పూర్తికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సి ఉందని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. గురువారం నగర శివారులోని కమ్మ సంఘం కళ్యాణ మండ పంలో కర్నూలు పార్లమెంట్ అధ్యక్షులు తిక్కారెడ్డి అధ్యక్షతన జిల్లా మహానాడు నిర్వహించారు. మహానాడు ప్రాంగణంలో ఏర్పాటు

మిగతా 2లో



టిడిపి పతాకాన్ని ఆవిష్కరిస్తున్న టిడిపి నాయకులు

- జిల్లా ఇరిగేషన్ ప్రాజెక్టుల పూర్తికి ప్రభుత్వం పై ఒత్తడి
- జిల్లా మహానాడు విజయవంతం

## బడుగు,బలహీన వర్గాలకు

# అండగా టీడీపీ



ఎన్‌టిఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

## త్రాగునీటి బాటిల్స్ పై

# ఐఎస్ఐ మార్క్ ఉందా?

- కిన్లే కాకుండా కిన్స్‌లీ వుంది పరిశీలించి చర్యలు తీసుకోండి
- బస్టాండ్ లో అన్న క్యాంటీన్ ఏర్పాటుకు చర్యలు
- రెండు ప్లాట్ ఫామ్ లకు ఒక మినరల్ వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయండి
- టాయిలెట్ లను శుభ్రంగా ఉంచండి
- బస్‌స్టాండ్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా




వాటర్ బాటిల్ పై ఐఎస్ఐ మార్కు ఉందా అంటూ పరిశీలిస్తున్న కలెక్టర్

**కర్నూలు, మేజర్ న్యూస్ :** కర్నూలు ఆర్టీసీ బస్టాండ్‌లో దుకాణాల్లో విక్రయిస్తున్న మంచి నీటి బాటిళ్ళపై ఐ ఎస్ ఐ మార్క్ ఉందా? లేదా? పరిశీలించాలని జిల్లా కలెక్టర్ రంజిత్ బాష సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఆర్టీసీ బస్ ప్రాంగణాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా స్టాల్స్ లో అమ్మకానికి ఉంచిన మంచినీటి బాటల్స్ పరిశీలించిన ఆయన కిన్లే బ్రాండ్‌కు దూప్లికేట్ కనిపిస్తోందని, వాటికి ఐఎస్ఐ ఉందా? చూడాలని ఆదేశించారు.బస్ స్టాండ్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఏపీఎస్‌ఆర్టీసీ రీజినల్ మేనేజర్‌ను ఆదేశించారు. ఏపీఎస్‌ఆర్టీసీ ఎంట్రన్స్ వద్ద ఉన్న హెూటల్‌కి వచ్చిన వారు వాహనాలను ఎలా పడితే అలా పార్కింగ్ చేయకుండా తగిన ఏర్పాట్లు

మిగతా 6లో



బస్టాండ్‌లో త్రాగునీటిని కలెక్టర్ పరిశీలిస్తున్న దృశ్యం



వాహనంపై వీరహనుమాన్ శోభాయాత్ర

## ఆధ్యాత్మికం..వీరహనుమాన్ శోభాయాత్ర

# కడు శోభాయామానం

- కాషాయ జెండాలతో శోభను సంతరించుకున్న నంద్యాల
- ఆకట్టుకున్న మహిళల కోలాటం..చిన్నారుల నృత్య వేషాదారణలు
- శోభాయాత్రకు పూలవర్షంతో స్వాగతం పలికిన ప్రజలు
- అందరూ ఐక్యమత్యంగా ఉంటేనే దేశం సుభిక్షం..ఎంపి బైరెడ్డి శబరి

**నంద్యాల కల్చరల్, మేజర్ న్యూస్ :** నంద్యాలలో కనివినీ ఎరుగని రీతిలో వీరహనుమాన్ శోభాయాత్ర ఆధ్యాత్మిక శోభతో ఎన్నడు లేనివిధంగా కాషాయ జెండాలతో...జాతీయ పతాకాలతో రెపరెపలాడుతూ చేసిన ర్యాలీ శోభాయామానంగా మారింది. ముందుగా శోభాయాత్ర ర్యాలీని విశ్వహిందూ పరిషత్ నేతలు డాక్టర్ రామకృష్ణారెడ్డి,వైయన్ రెడ్డి, విష్ణు వర్ధన్‌రెడ్డి, బుగ్గన మౌళీశ్వర రెడ్డి,

మిగతా 6లో

## చెక్‌పోస్టులలో నిఘా పెంచి అక్రమ మద్యంకు అడ్డుకట్ట వేయాలి

- నవోదయం2.0 పకడ్బందీగా నిర్వహించాలి
- రాష్ట్ర ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** చెక్‌పోస్టులలో నిఘాను పెంచి అక్రమ మద్యం జిల్లాలోకి రాకుండ అడ్డుకట్ట వేయాలని రాష్ట్ర ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ ఐపిఎస్ అన్నారు. గురువారం ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ కార్యాలయంలో జిల్లా డిప్యూటీ కమీషనర్ అసిస్టెంట్

మిగతా 7లో




మాట్లాడుతున్న ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ

సూర్య
శుక్రవారం | 23 మే 2025

# బడుగు,బలహీన వర్గాలకు అండగా టీడీపీ

(మొదటి పేజీ తరువాయి)

చేసిన టిడిపి పతాకాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. అనంతరం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదనంతరం ఇటీవల జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడిలో మరణించిన మృతులకు, వైసిపి నాయకుల చేతిలో హత్యకు గురైన టిడిపి కార్యకర్తల ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. అనంతరం జరిగిన సభలో జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి మాట్లాడుతూ వైసిపి రాక్షస పాలనకు విసుగు చెందిన ప్రజలు తెలుగుదేశం పార్టీని భారీ మెజార్టీతో గెలిపించారని, జిల్లాలో కూడా భారీ విజయం సాధించామన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో రెండు పార్లమెంట్ స్థానాలు, 14శాసనసభ స్థానాల్లో 12స్థానాల్లో విజయం సాధించామని పేర్కొన్నారు. మంత్రాలయం, ఆలూరు నియోజకవర్గాల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలైనా మిగిలిన స్థానాల్లో భారీ విజయం సాధించామన్నారు. పార్టీ కోసం కష్టపడిన వారిని చాలామందిని గుర్తించి నామినేటెడ్ పదవులు ఇవ్వడం జరిగిందన్నారు. త్వరలో మరిన్ని నామినేటెడ్ పదవులు ఇచ్చేందుకు పార్టీ అధిష్టానం సిద్ధంగా ఉందన్నారు. ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బివి జయనాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ మహానాడులో ప్రవేశపెట్టి చర్చించిన తీర్మాణాలను రాష్ట్ర స్థాయిలో తీర్మాణం చేయించి త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేయాలన్నారు. గుండ్రేవులు, వేదావతి, ఆర్‌డిఎస్ ప్రాజెక్టులు పూర్తి చేయడం, హంద్రీనీవా నుండి చెరువులు నింపడంతో పాటు సాగునీరు అందించేందుకు కృషి చేయాలని కోడుమూరుకు తాగునీరు తాగునీరు అందించేందుకు గాజుల దిన్నె నుండి నీరు తీసుకురావడం వంటి తీర్మాణాలు మహానాడు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అలాగే నియోజకవర్గాల వారిగా జరిగిన మహానాడు తీర్మాణాలను చదివి వినిపించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రతిఒక్కరు దృష్టి సారించాలని కోరారు. ఎంపి బస్తిపాటి నాగారాజు ఇతర నాయకులు మాట్లాడుతూ ఈ నెల 27, 28, 29వ తేదీల్లో కడపలో నిర్వహించనున్న మహానాడుకు జిల్లా నుండి భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**మంత్రి టీజీ భరత్ లేకుండా మహానాడు నిర్వహించడం ఏంటి..? మాజీ మంత్రి కెఈ ప్రభాకర్ :** జిల్లా మహానాడులోజిల్లాకు చెందిన మంత్రి టీజీభరత్ హాజరు కాకపోవడం భాదగా అనిపిస్తుందని ఆయన లేకుండ మహానాడు ఎలా నిర్వహిస్తారని మాజీ మంత్రి కెఈ ప్రభాకర్ ఆక్షేపణ వ్యక్తం చేశారు. మహానాడులో కెఈ ప్రభాకర్ పలు విమర్శలు చేశారు. తాము మంత్రిగా పనిచేశామని అప్పట్లో మహానాడుకు హాజరయ్యేవారిమ ని గుర్తు చేశారు. రాష్ట్రంలో అన్ని మున్సిపల్ కార్పొ రేషన్లలో మేయర్లను దించివేయడం జరుగుతుందని కర్నూలులోనూ వైసిపి మేయర్‌ను ఎందుకు దించడం లేదని ప్రశ్నించారు. వైసిపి నాయకులకు అనుకూలంగా పనిచేయడం పద్దతి కాదని రెండు నెలలు చూస్తామని అప్పటికీ మేయర్‌ను దించకపోతే తానే రంగంలోకి దిగు తానంటూ పార్టీ నాయకులకు అల్టిమేటం జారీ చేశారు. దీంతో ఒక్కసారిగా మహానాడులో టిడిపి శ్రేణులు అవాక్కయ్యారు.

**మహానాడు విజయవంతం :** టిడిపి కర్నూలు జిల్లా మహానాడు విజయవంతమైనట్లు టిడిపి నాయకులు ప్రకటించారు. జిల్లా మహానాడులో చేసిన తీర్మాణాలను రాష్ట్ర స్థాయిలో తీర్మాణం ఆమోదింప చేస్తామని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి టిడిపి నాయకులు, కార్యకర్తలు తరలి రావడంతో మహానాడు వేదిక కలకలలాడింది. మహానాడు పురస్కరించుకుని కర్నూలు నగరమంతా పసుపు మయంగా మారింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కెఈ శ్యాంబాబు, బొగ్గుల దస్తగిరి, ఆదోని, మంత్రాలయం, ఆలూరు ఇంచార్జ్‌లు మీనాక్షినాయుడు, రాఘవేంద్రరెడ్డి, వీరభద్రగౌడ్, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ ఎదురూరు విష్ణువర్ధన్‌రెడ్డి, సీనియర్ నాయకులు గౌరు వెంకటరెడ్డి, నాగేశ్వరరావు యాదవ్, తుగ్గలి నాగేంద్ర, వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పటాళ్ల బొజ్జమ్మ, కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, తెలుగు మహిళా నాయకురాలు ముంతాజ్, కార్పొరేటర్ పద్మలతారెడ్డి, కార్పొరేటర్లు, టిడిపి అనుబంధ సంఘాల నాయకులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


పాల్గొన్న కార్యకర్తలు,నాయకులు


మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి,


మాట్లాడుతున్న ఎంపి బస్తిపాటి నాగరాజు


మాట్లాడుతున్న మంత్రి కెఈ ప్రభాకర్

# మద్యాన్ని తాకట్టు పెట్టిన ఘనుడు జగన్

(మొదటి పేజీ తరువాయి)

బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, గిత్త జయసూర్యలు హాజరయ్యారు. మంత్రిఫరూక్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ లో ఉన్నానని అన్నారు. తనకు పదవులు రావడానికి కారణం నంద్యాల ప్రజలు పెట్టిన బిక్షనని అన్నారు. తెలుగుగంగ ప్రాజెక్టును తెచ్చిన ఘనత దివంగత ఎన్‌టీఆర్‌దేనని అన్నారు. రైతులకు శ్వాశత పనులు చేసిన ఘనత టీడీపీకి దక్కుతుందని అన్నారు. చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడని అన్నారు. గతంలో హైదరాబాద్, సైదరాబాద్, హైటెక్ సిటీని అభివృద్ధి చేసి చూపించారని, ఇప్పుడు అమరావతిని అభివృద్ధి చేస్తారని అన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను చంద్రబాబు అభివృద్ధి చేశాడని అన్నారు. జగన్ మాట్లాడే భాషను ప్రజలు అసహ్యాంచుకుంటున్నారని అన్నారు. పోలీసులను బట్టలూ డదీసి కొడతామనడం ఎంత వరకు సమంజసం అన్నారు. కడపలో హౌజ్ హౌస్‌ను పూర్తి చేయలేదని, కర్నూలులో ఉర్ధూ యూనివర్శిటీ అలాగే ఉందని అన్నారు. చంద్రబాబును విమర్శించే అర్హత జగన్‌కు లేదని అన్నారు. మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ వైసీపీది అరాచక పాలన అన్నారు. టీడీపీ అభివృద్ధి - సంక్షేమ పాలన అందిస్తుందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రాత్రి, పగలు కష్టపడు తున్నారని అన్నారు. నంద్యాలలో చంద్రబాబును అరెస్టు చేయడాన్ని ఇంకా మరువలేదని అన్నారు. ఆయన అరెస్టుతోనే వైకాపా పతనం ప్రారంభమైందని అన్నారు. ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఎన్‌టీఆర్ యుగపురుషుడని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ చంద్రబాబు లక్ష్యమని అన్నారు. మహానాడులో ఆమె ఘాటైన వ్యాఖ్యలు చేశారు. పార్టీకి నష్టం కలిగించే వారిని ఉపేక్షించేది లేదన్నారు. అంతర్గత విమర్శలు మానుకోవాలని అన్నారు. తనను విమర్శించే టీడీపీ ప్రజాప్రతినిధులకు చురకలు అంటించారు. ప్రపంచంలోనే తెలుగువారికి ఎన్‌టీఆర్ ప్రత్యేక గుర్తింపు తెచ్చారన్నారు. 43 ఏళ్ళ సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో అటుపోట్లను ఎదుర్కొకుందని అన్నారు. నంద్యాల జిల్లా టీడీపీ ఐక్యతకు బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు పని చేయాలని అన్నారు. రాజధాని లేని రాష్ట్రానికి అమరావతి రాజధానిగా ప్రధాని మోదీ చేతుల మీదుగా పునఃనిర్మాణ పనులను ముఖ్యమంత్రి మొదలు పెట్టారని అన్నారు. పార్లమెంట్ పరిధిలో కొందరు ప్రజాప్రతినిధులు ఎంపీగా తనపై వ్యక్తిగత విమర్శలు, అవాక్కులు, చెవాక్కులు మాట్లాడుతున్నారని, ఇది సరైనది కాదని అన్నారు. వాటిని లెక్క చేయనని అన్నారు. నాపై విమర్శలు మాని టీడీపీ నిర్మాణానికి, ప్రజలు అభివృద్ధి కోసం ఆలోచించాలని చురకలంటించారు. మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, మన్నెం సుబ్బారెడ్డి, మౌలానా ముస్తాక్ అహమ్మద్, ఏవీ సుబ్బారెడ్డి, రాజశేఖర్ గౌడ్‌లు, పార్టీ ప్రతినిధులు మాట్లాడారు.

**డోన్ ఎమ్మెల్యే గైర్హాజరు..ఎంపీ పేరు మరిచిపోయానన్న మన్నెం..డోన్‌లో తన కార్యకర్తలకు అన్యాయం..:** మహానాడుకు డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్‌రెడ్డి హాజరు కాలేదు. టీడీపీ నంద్యాల జిల్లా ఇన్‌చార్జి మాంధ్ర శివానందరెడ్డి, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డిలు హాజరు కాలేదు. ఆర్‌ఐసీ చైర్మన్ సుబ్బారెడ్డి మహానాడులో వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. నంద్యాల ఎంపీ పేరు మరిచిపోయానని ఒకసారి, గుర్తు లేదని ఒకసారి అనడంతో ఒక్కసారిగా వేధిక వేడెక్కింది. డోన్ నియోజక వర్గానికి ఇప్పటి వరకు నిధులను కేటాయించలేదం టూ వ్యాఖ్యానించారు. తాను ఇన్‌చార్జిగా ఉన్నప్పుడు తనవెంట నడిచిన కార్యకర్తలకు అన్యాయం జరుగుతుందని, ఇప్పటి వరకు న్యాయం గురించి ఎవరూ ఆలోచించలేదని అన్నారు. ఆయన వ్యాఖ్యలపై ఎంపీ తన ప్రసంగంలో చురకలు అంటించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శులు రామచంద్రారావు, ఏవీఆర్ ప్రసాద్, తాతిరెడ్డి తులసిరెడ్డి, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌ఎండీ ఫిరోజ్, జిల్లెల శ్రీరాములు, శ్రీకాంత్‌రెడ్డి, యాదవ్, విశ్వనాథ్‌రెడ్డి, ఇలియాస్, మహబూబ్ వలి, కలీల్, ఖండే శ్యామ్‌సుందర్ లాల్,చలంబాబు, కేసీ కెనాల్, తెలుగుగంగ ప్రాజెక్టు అధ్యక్షులు సంజీవరెడ్డి, బన్నూరు రామలింగారెడ్డి, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

**బలహీన వర్గ ప్రతినిధికి ఇచ్చే గౌరవం ఇదేనా..! :** బలహీన వర్గానికి చెందిన మల్లెల రాజశేఖర్ గౌడ్ నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా ఉన్నారు. మహానాడు వేదికపై ఏర్పాటు చేసిన బ్యానర్‌లో ఆయన ఫోటో లేకపోవడం బీసీలకు ఇచ్చే గౌరవం ఇదేనా అన్నా అంశాన్ని ఆ వర్గం ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జిల్లా టీడీపీ అధ్యక్షుడిని విస్మరించడాన్ని ఆ వర్గం తీవ్రంగా తప్పు పడుతున్నారు.


మాట్లాడుతున్న మంత్రి ఫరూక్


మాట్లాడుతున్న మంత్రి బీసీ జనార్థన్‌రెడ్డి


మాట్లాడుతున్న మాజీ మంత్రి ఏరాసు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి



జిల్లా మహానాడు స్టేజీ బ్యానర్‌లో నంద్యాల టిడిపి జిల్లా అధ్యక్షులు మల్లెల్ల రాజశేఖర్‌గౌడ్ చిత్రం లేని దృశ్యం


హాజరైన కార్యకర్తలు


మాట్లాడుతున్న ఎంపీ శబరి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే గిత్త జయసూర్య


మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ


మాట్లాడుతున్న ఎమ్మెల్యే గౌరు చరిత

# మంత్రాలయంకు సాగునీరు అందించాలి

## – జిల్లా మహానాడులో తీర్మానం
## – టీడీపీ ఇంఛార్జీ రాఘవేంద్రరెడ్డి



మాట్లాడుతున్న టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో వలసలను తగ్గించడానికి లిఫ్ట్ ఇరిగేషన్‌తో సాగునీరు అందించాలని టీడీపీ ఇంచా ర్జీ రాఘవేంద్రరెడ్డి తీర్మాణాన్ని ప్రస్తావించారు. కర్నూలులో జరిగిన మినీ మహానాడులో మంత్రాలయం నియోజకవర్గంలో తీర్మానించిన సమస్యలను వెల్లడించారు. టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి మాట్లాడు తూ, గురు రాఘవేంద్ర లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలో దొంగలించబడిన మోటార్లను ఏర్పాటు చేసి ప్రారంభించాలన్నారు. ఆర్డియస్ రైట్ కెనా ల్ని ప్రారంభించి ఆగిపోయిన లిఫ్ట్ ఇరిగేషన్లకు నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలన్నారు. నియోజకవర్గంలో పూర్తిగా దెబ్బతిన్న ఎమ్మిగనూరు టూ మాలపల్లి, పెద్దకడుబూరు నుండి ఆదోని బైపాస్, కోసిగి నుండి ఉరుకుంద రోడ్లను వేయాలన్నారు. గురు రాఘవేంద్ర ప్రాజెక్టులో ఉన్న పంప్‌హౌస్‌లో రిపేరి చేయించాలన్నారు. మంత్రా లయం నియోజకవర్గంలో వలసలు తగ్గించడానికి లిఫ్ట్ ఇరిగేషన్ అర్టికల్చర్‌పై అవగాహన కల్పించాలి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేయాలి. జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ ఏర్పాటు చేయాలి. నియోజకవర్గంలో డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలి. నియోజకవర్గంలో తాగునీటి కోసం, రేటుకోసం సమ్మర్ స్టోరేజీ ట్యాంకు నిర్మించాలి. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మంత్రాలయం నియోజకవర్గం ముత్తురెడ్డి, రామిరెడ్డి, టిప్పుసుల్తాన్, చూడి సురేష్ నాయుడు, తోవి రామకృష్ణ, నడిగేని అయ్యన్న అడివప్ప గౌడ్, లక్ష్మయ్య, వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి



ఆటోడ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ సిఐ

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని ట్రాఫిక్ సిఐ మన్సూరుద్దీన్ అన్నారు. గురువారం నగరంలోని కొత్తపేట దగ్గరున్న ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో 50మంది ఆటో డ్రైవర్లకు రహదారి భద్రత, నిబంధనలపై అవ గాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహనకు వీడియోలు చూపించి ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఆటోడ్రైవర్లు, డ్రైవింగ్ లైసెన్స్‌లు, ఆటోలు నడిపేటప్పుడు ఆటో రికార్డులు తప్పక కలిగి ఉండాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరుగ కుండ నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. ఆటో డ్రైవర్లు డ్రైవింగ్ లైసెన్స్‌లు, ఆటోలు నడిపేటప్పుడు రికార్డులు తప్పక కలిగి ఉండాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించారు.

# హనుమాన్ జయంతి వేడుకలు



బ్యానర్‌తో హనుమాన్ భక్తులు

**హొళగుంద,మేజర్‌న్యూస్‌:** హొళగుంద మండలంలో గురవారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.అగ్రహారం ఆంజనేయస్వామి దేవాలయంలో సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులు విశేషంగా పూజలు చేశారు.స్వామి వారికి పంచామృతాభిషేకం, సుప్రభాతసేవా,మహమంగళారతి పూజలను చేసి స్వామి వారికి ఆకుల,పూలతో అలంకరించారు.భక్తులు అధిక సంఖ్యలో హజరై ప్రత్యేకంగ పూజలు చేశారు.ఆదేవిధంగా స్థానిక కోటాంజనేయస్వామి, బాలాంజనేయస్వామి దేవాలయంలో తిరుపతి తిరుమల దేవాస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వరంలో హనుమాన్ విగ్రహానికి ప్రత్యేకంగా పూజలు చేసి బ్యానర్‌తో ప్రదర్శన చేశారు.జై శ్రీరామ్..జై హనుమాన్...జై భజరంగదళ్..అంటు భక్తులు నినాదాలు చేశారు.స్వామి వారిని భక్తిశ్రద్ధలతో పూజించారు.వచ్చిన భక్తులకు ఆయా దేవాలయాలో ప్రసాదాలను వితరణ చేశారు.మండలంలోని గ్రామీణా ప్రాంతాల్లో హనుమాన్ జయంతి వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించారు.

# ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయెుద్దు

## – నగరపాలక మేనేజర్ చిన్నరాముడు



అసంతృప్తి వ్యక్తం చేస్తున్న దృశ్యం

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** ప్రజల నుండి వచ్చే ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయెుద్దని నగరపాలక సంస్థ మేనేజర్ యన్ చిన్నరాముడు సిబ్బందికి సూచించారు. గురువారం ఆయన నగరపాలక కార్యాలయంలోని ప్రజా ఫిర్యాదుల స్వీకరణ విభాగాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. సంబంధిత విభాగ అధికారి అందుబాటులో లేకపోవడం, దస్త్రాలు సక్రమంగా లేకపోవడంపై మేనేజర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ నగరంలో నగరపాలకకు సంబంధించి ఎన్నో సమస్యలు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ విభాగానికి వస్తాయని, కాబట్టి ఇక్కడ పనిచేసే సిబ్బంది ఏమాత్రం అజాగ్రత్తగా ఉండరాదన్నారు. వచ్చిన విన్నపాలను తక్షణమే సంబంధిత అధికారులకు పంపించి, ఎప్పటికప్పుడు సమస్య పరిష్కార స్థితిని కనుగొని ఫిర్యాదుదారుడికి తెలియజేయాలని సూచించారు. పని వేళల్లో తప్పనిసరిగా అందుబాటులో ఉండాల్సిందేనని, దస్త్రాలను సక్రమంగా నిర్వహించాలని మేనేజర్ ఆదేశించారు. చిన్నపాటి సమస్యల పరిష్కారం కోసం హెల్ప్‌లైన్ నెంబర్ 7422992299కి కాల్ లేదా వాట్సప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని అలాగే పురమిత్ర యాప్‌లో సైతం ప్రజలు తమ సమస్యలను తెలపవచ్చని మేనేజర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సరస్వతి, నాగమణి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మహానందిలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



ఆంజనేయ స్వామికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్య క్షేత్రంలో హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం ఆంజనేయ స్వామి ఆలయంలో వేదపండితులు రవిశంకర అవధాని వేదమంత్రాలతో ఆలయ ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి, ఏఈవో మధులచే స్వామివారికి అభిషేకం, సింధూర అర్చన, తమలపాకులతో ఆకుపూజ కార్యక్రమాలను నిర్వహించారు. వడపప్పు, పానకం నైవేద్యంగా స్వామివారికి సమర్పించి భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ మల్లయ్య, సుబ్బారెడ్డి, ముఖ్య అర్చకులు మూలస్థానం శివశంకర శర్మ, తదితరులు పాల్గొన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో వెలసిన రామాలయాలలో, ఆంజనేయస్వామి ఆలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. స్వామివారికి విశేష పూజల అనంతరం అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.



భక్తులకు ప్రసాద వితరణ చేస్తున్న దృశ్యం

# కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతే అభివృద్ధి పనులు



మాట్లాడుతున్న నాయకులు

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత అభివృద్ధి పనులు జరగుతున్నాయని నాయకులు పంపాపతి,ఎర్రిస్వామి,అబ్దుల్ సుభాన్,దిడ్డి వెంకటేశ్,జాకీర్,మోయిన్,తిప్పన్న,మంజునాథ్ అన్నారు.గురవారం వారు మాట్లాడుతు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమూలు చేస్తున్నారన్నారు.అవ్వ తాతలకు ఉన్న రూ,3 వేలు ఫించన్‌ను రూ.4 వేలుకు పెంచడం జరగిందన్నారు.ఉచిత గ్యాస్ సిలెండర్ పథకం.వచ్చే నెలలో తల్లికి వందనం కింద విద్యార్థులకు రూ.15 వేలు,అన్నధాతలకు సుఖిభవ పథకం,మహిళలకు ఉచిత బస్సు పథకాలను అమూలు చేస్తున్నట్లు చెప్పారు.గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ళలో ఒక్క రేషన్ కార్డును ఇవ్వలేదని కూటమి ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డులను అందిస్తుందన్నారు.ఇల్లులేని పేదలకు ఇంటి పట్టాలను అందిస్తుందన్నారు.ఆయితే కొంత మంది వైసీపీ కార్యకర్తలు ఇంటింటికి తిరిగి రేషన్ కార్డులను,ఇంటి పట్టాలను మేము ఇప్పిస్తామని సామాన్యుల ద్వార డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిసిందన్నారు.ఎవ్వరికి డబ్బులు ఇవ్వాల్సిన అవసరంలేదని ప్రజలకు వారు చెప్పారు.ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేవాళ్ళపై తగ్గిన చర్యలు ఉంటాయని వారు హెచ్చరించారు.

# ఘనంగా హనుమాన్ జయంతి

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్ :**

హనుమాన్ జయంతి సందర్భంగా గురువారంనాడు బనగానపల్లె పట్టణంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయం నందు మరియు రవ్వలకొండపై శ్రీబాలాంజనేయస్వామి దేవస్థానం నందు స్వామి వారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. గురువారంనాడు వేకువజాము నుండే ఆయా ఆలయాలలో భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకొని శ్రీ ఆంజనేయస్వామి, శ్రీ బాలాంజనేయస్వామి వారికి అర్చనలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలను నిర్వహించడం జరిగింది. భక్తులు హనుమాన్ జయంతి సందర్భంగా స్వామి వారికి తమ మొక్కులను చెల్లించుకున్నారు. వచ్చిన భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ గావించారు. సాయంకాలం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు.

# నిర్ణీత గడువులో రీ సర్వే పూర్తి చేయాలి



**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్‌:** నిర్ణీత గడువులోగా రీ సర్వే పూర్తి చేయాలని నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణుచరన్ తెలిపారు. గురు వారం నాడు బనగానపల్లె మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో జరుగుతున్న రీ సర్వే పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్ణీత గడువులోగా రీ సర్వే పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బనగానపల్లె తహశీల్దార్ నారాయణ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# సంప్రదాయబద్ధంగా వైభవంగా హనుమాన్ జయంతి



**అవుకుమేజర్,న్యూస్ :** మండల కేంద్రమైన అవుకులోని రాజ వీధిలో గల శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని గురువారం ఉదయం నుంచే ప్రత్యేక పూజా కార్యక్రమాలను అర్చకులు నిర్వహించారు. ఉదయమే శ్రీ స్వామి వారికి పంచామృతాభిషేకము, ఆకు పూజ, వడమాల కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు విరివిగా శ్రీ స్వామి వారిని దర్శించుకొని పూజలు చేసి నిర్వాహకులు అందించిన తీర్థప్రసాదాలను తీసుకున్నారు. అలాగే మండలంలోని అన్ని ఆంజనేయస్వామి దేవాలయాల్లోను శ్రీ స్వామి వారికి భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి భక్తిప్రపత్తిని చాటుకున్నారు.

# భక్తి శ్రద్ధలతో హనుమాన్ జయంతి



**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** హనుమాన్ జయంతి సందర్భంగా మండలంలోని దేవాలయాల్లో స్వామివారికి ప్రత్యేక అలంకరణ, పంచామృతాభిషేకాలు గురువారం నిర్వహించారు. ఆర్ జంబులదిన్నె గ్రామంలో అర్చకులు లక్ష్మణ స్వామి, ఉయ్యాలవాడలో అర్చకులు భాస్కర శర్మ, మోహనకృష్ణ, సుద్దమల్ల గ్రామంలోని దేవాలయంలో అర్చకులు కమలేష్ శర్మ, ఇంజేడు ఆంజనేయ స్వామి దేవాలయంలో అనంత శర్మ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సామూహిక హనుమాన్ ఛాలీసా పారాయణాన్ని, కుంకుమార్చనను ఏర్పాటు చేశారు. పాల్గొన్న భక్తులందరికీ వడపప్పు, పానకం పంపిణీ చేశారు. హనుమాన్ జయంతి విశిష్టత గురించి అర్చకులు భక్తులకు వివరించారు.

# ప్రజలందరూ నేరాల నిర్మూలనకు సహకరించాలి



మాట్లాడుతున్న సిఐ మధుసుధన్‌గౌడ్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ప్రజలందరు నేరాల నిర్మూలనకు సహకరించాలని కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్ అన్నారు. గురువారం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఉత్తర్వుల మేరకు డిఎస్పీ బాబు ప్రసాద్ ఆద్వర్యంలో ఫోర్త్ టౌన్ సిఐ మధుసుధన్ గౌడ్, సబ్ డివిజన్‌లోని ఎస్ఐలు, సిబ్బంది, హోంగార్డులతో కలిసి షరీన్ నగర్‌లోని అన్ని వీధులలో తిరుగుతూ పాత నేరస్తులను, రౌడీషీటర్లను, ట్రబుల్ మాంగర్స్ (కార్డెన్ సెర్చ్ ఆపరేషన్)ఇళ్లను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా పాత నేరస్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. అలాగే రిజిస్టర్ ప్రతాలు సరిగా లేని సుమారు 12బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. నాకా బంధి తదనంతరం షరీన్ నగర్ నందు వాహన తనిఖీలు, ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మధుసూధన్ గౌడ్ మాట్లాడుతూ చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యక్రమాల గురించి ఎప్పటికప్పుడు పోలీసులకు సమాచారం అందించాలని, ఎవరైనా కొత్తవారు అనుమానస్పదంగా కనిపిస్తే స్థానిక పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని కోరారు.

# “షైనింగ్ స్టార్స్” అవార్డు అందుకున్న మోడల్ స్కూల్ విద్యార్థులు



మంత్రి లోకేష్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న విద్యార్థులు

**పాములపాడు,మేజర్‌న్యూస్ :** పాములపాడు మండలంలోని మోడల్ స్కూల్‌లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు “షైనింగ్ స్టార్స్” అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నాగ రవీంద్ర అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పదవ తరగతి టాపర్లను సత్కరించడానికి “షైనింగ్ స్టార్స్” అనే కార్యక్రమాన్ని మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి నారా లోకేష్ ఉండవల్లిలోని తన నివాసంలో నిర్వహించారని ఈ కార్యక్రమంలో అత్యున్నత మార్కులు సాధించిన 47 మంది విద్యార్థులను లోకేష్ “షైనింగ్ స్టార్స్” అనే అవార్డులతో సత్కరించారని తెలిపారు. ఇందులో భాగంగా తన పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల్లో 593 మార్కులు సాధించిన మల్లన్న, 591 మార్కులు సాధించిన జాల యశస్విని ఇద్దరూ “ సైనింగ్ స్టార్స్ ”అవార్డులు పొందడం వారు మన పాఠశాల విద్యార్థులు కావడం హర్షనించదగ్గ విషయమని అన్నారు. విజయం సాధించిన విద్యార్థు లు ప్రభుత్వ పాఠశాలల బలాన్ని చూపిస్తుందని అంటూ, అత్యున్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆంధ్రప్రదేశ్ విద్యా వ్యవస్థకు “బ్రాండ్ అంబాసిడర్లు” అని కొనియాడారు. మంచి మార్కుల కోసం కష్టపడి చదివిన విద్యార్థులను, ప్రోత్సహించిన తల్లిదండ్రు లను, వారి ప్రతిభకై అనునిత్యం కృషిచేసిన తమ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను మెచ్చుకొన్నారు. మన ఆదర్శ పాఠశాలలో పదో తరగతికి రాబోయే విద్యార్థులు వీరిని ఆదర్శంగా తీసుకోవాలని సూచనలు ఇచ్చారు.

# పాలీసెట్ ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన మేఘన కోచింగ్ సెంటర్ విద్యార్థులు

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** పాలీసెట్ ఎంట్రన్స్ ఫలితాల్లో మేఘన కోచింగ్ సెంటర్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబర్చినట్లు కోచింగ్ సెంటర్ డైరెక్టర్ జయసింహారెడ్డి తెలిపారు. గురువారం వెలువడిన పాలీసెట్ ఎంట్రన్స్ ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులు టీడీపీ కార్యాలయం (రాజ్ టాకీస్)లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ శాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్‌లను కలువగా పాలీసెట్ ఎంట్రన్స్ ఫలితాల్లో ప్రతిభ చూపిన మేఘన కోచింగ్ సెంటర్ విద్యార్థులను వారు ఘనంగా సన్మానించి మెమోంటోలు అందించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ పాలీసెట్ పరీక్షల్లో స్టేట్ లెవెల్ ర్యాంకులు నంద్యాల విద్యార్థులు సాధించడం అభినందనీయమని, విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి తగిన రీతిలో కోచింగ్ ఇచ్చి మంచి ర్యాంకుల సాధనకు కృషి చేసిన మేఘన కోచింగ్ సెంటర్ డైరెక్టర్ జయసింహారెడ్డిలను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం డైరెక్టర్ జయసింహారెడ్డి మాట్లాడుతూ తమ కోచింగ్ సెంటర్ విద్యార్థులు సాత్విక్ 120 మార్కులకు 119 మార్కులు సాధించి జిల్లా ఫస్ట్ ర్యాంక్, స్టేట్ లెవెల్‌లో 43వ ర్యాంకు సాధించారని అన్నారు. అలాగే అర్మాన్ అహమ్మద్ 107 మార్కులు, బి.పూర్విత 98 మార్కులతో స్టేట్ లెవెల్ ర్యాంకులు సాధించడం అభినందనీయమని అన్నారు. గత 15 సంవత్సరాల నుంచి మేఘన కోచింగ్ సెంటర్‌లో స్టేట్ లెవెల్‌లో ర్యాంకులు సాధించడం జరిగిందని అన్నారు. ఈ సంవత్సరం 235 మంది విద్యార్థులు ఎగ్జామ్ రాయగా 216 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 92 శాతం అర్హత సాధించారని అన్నారు. స్టేట్ ర్యాంకులు, జిల్లా ఫస్ట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులను, ర్యాంకులు సాధించడానికి కృషి చేసిన అధ్యాపక బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం శివ, జమాల్, మల్లికార్జున, హమీద్, వంశీ, నరేష్, వీరశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



జిల్లా ఫస్ట్ ర్యాంకు సాధించిన విద్యార్థిని శాలువతో సన్మానిస్తున్న మంత్రి ఎన్ఎండి ఫరూక్



ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న ఎన్ఎండీ

# సర్వసభ్య సమావేశంలో రచ్చ... రచ్చ...

- పంచాయతీ కార్యదర్శుల పై ముక్తకంఠంగా ఆగ్రహం వ్యక్తం చేసిన సర్పంచులు
- సమావేశానికి మండల అధికారులు డుమ్మా
- పంచాయతీ నిధులను కార్యదర్శి స్వాహా చేశారన్న సర్పంచ్



సమావేశంలో అర్జీ సమర్పిస్తున్న సర్పంచు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి

**పత్తికొండ మేజర్ న్యూస్ :** మూడు నెలలకొక్కసారి జరిగే సమావేశానికి మండల అధికారులు డుమ్మా కొట్టడం గమనార్హం. స్థానిక ఎంపిడిఓ సమావేశ భవనంలో గురువారం సర్వసభ్య సమావేశం ఎంపిపి నారాయణదాసు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి మండల అధికారులు, సర్పంచులు, ఎంపిటీసీలు హాజరయ్యారు. ఆర్‌అండ్‌బి, డాక్టర్లు, ఉద్యానవన శాఖ అధికారులు డుమ్మా కొట్టారు. ఈ సమావేశానికి క్రిందిస్థాయి సిబ్బంది హాజరయ్యారు. సమావేశానికి అధికారులు డుమ్మా కొట్టడంతో సర్వసభ్యసమావేశం రచ్చ రచ్చగా కొనసాగింది. పంచాయతీ కార్యదర్శులపై సర్పంచులు ముక్త కంఠంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో పంచాయతీ కార్యదర్శి పంచాయతీ నిధులను స్వాహా చేశారని ఆధారాలతో సహా ఫిర్యాదు చేస్తే రికవరీ చేస్తామని చెప్పి ఇంతవరకైనా పట్టించుకోకుండా కాలయాపన చేశారని వారిని నిలదీశారు. విధులకు కూడ సక్రమంగా హాజరు కావడం లేదని సచివాలయ ఉద్యో ఇష్టానుసారంగా విధులు నిర్వర్తిస్తున్నారని పై అధికారులు పర్యావేక్షణ కొరవడడమే కారణమన్నారు. ఇంటి వద్దే ఉంటూ, విధులు నిర్వర్తించమని కలెక్టర్ ఆదేశాలు ఏమన్నా ఉన్నాయా అంటూ ప్రశ్నించారు. ఎంపిడిఓ, ఈఓఆర్‌డిలకు అర్జీ సమర్పించారు. ఉపాధి హామీ ఏపిఓ, వెలుగు ఏపిఎం పనులు చేయడం లేదని నిలదీశారు. గ్రామాల్లో ఇంటి పన్ను కొళాయి పన్నులు వసూలు చేయడం లేదని ఈఓఆర్‌డిని సర్పంచు కేశవరెడ్డి ప్రశ్నించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ కవితారెడ్డి, ఈఓఆర్‌డి నరసింహులు, సర్పంచులు, ఎంపిటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** హనుమాన్ జయంతి వేడుకలను మండల వ్యాప్తంగా ఆంజనేయస్వామి ఆలయాల్లో ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని లొద్దిపల్లె, ఓర్వకల్లు, కాల్వ, హుస్సేనాపురం, మీదివేముల, నన్నూరు, ఉయ్యాలవాడ, ఉప్పలపాడు గ్రామాలతో పాటు మండల వ్యాప్తంగా ఆంజనేయస్వామి ఆలయంలో ఉదయం నుంచి భక్తులు చేరుకుని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల్లో ఆలయ ప్రధాన అర్చకులు స్వామివారికి ఉదయం నుంచి విశేష అభిషేక పూజలతో పాటు హనుమాత్ కవచహోసనం పూజలు, యజ్ఞాలను నిర్వహించారు. లొద్దిపల్లె గ్రామంలో సాయంత్రం కోలాటాల మధ్య స్వామి వారిని అంగరంగ వైభవంగా గ్రామప్రజలు పురవీధుల గుండా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మినీ మహానాడులో పాల్గొన్న మంత్రి బి.సి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి బి.సి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** గురువారంనాడు నంద్యాల మార్కెట్‌యార్డు నందు నిర్వహించిన పార్లమెంటరీ పార్టీ మినీ మహానాడుకు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించిన తరువాత ఇప్పటి వరకు ఎన్నో మహానాడులు చేసుకున్నామని ప్రతి మహానాడుకు ఒక విశిష్టత ఉందన్నారు. నాడు 2019లో వైసీపీ అరాచక పాలన ప్రారంభిస్తే నేడు అభివృద్ధి సంక్షేమంతో పాలన ప్రారంభిచామన్నారు. రాష్ట్రంలో అత్యంత సీనియర్ అవినీతి మచ్చలేని నాయకుడు చంద్రబాబును నంద్యాలలో అరెస్టు చేసి తీసుకెలుతుంటే తామెంతో ఆందోళన చెందామన్నారు. యువనేత లోకేష్ కుప్పంలో యువగళం పాదయాత్రను ప్రారంభించినప్పుడు ఎన్నో ఇబ్బందులకు గురి చేశారన్నారు. యువగళంలో లోకేష్ వెంట అడుగులో అడుగు వేస్తూ వస్తుంటే పలమనేరు వచ్చేటప్పటికీ మైకులు కూడా కట్ చేసే పరిస్థితి నెలకొనిదంన్నారు. నాడు రాజధానికి భూములు ఇచ్చిన రైతులను ఇబ్బంది పెట్టి రాజధాని లేకుండా చేశారన్నారు. అమరావతి మహిళా రైతులను ఇబ్బంది పెట్టిన పాపమే నేడు 11సీట్లకు పడిపోయేలా చేసిందన్నారు. పంచాయితీరాజ్ , అమరావతి, పోలవరంను నిర్వీర్యం చేశారని తెలిపారు. తప్పుడు పాలన చేసే అలవాటు తప్పుడు కేసులు పెట్టే వ్యవహారశైలి వైకాపా వారికే సొంతమన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సూపర్‌సిక్స్‌ను అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే ఫించన్‌లను పెంచడం జరిగిందని దీపం పథకం అమలు చేస్తున్నామని త్వరలో తల్లికి వందనం , మహిళలకు ఉచిత బస్సు అమలు చేస్తామన్నారు. గోరుకల్లు ప్రాజెక్టు , అలగనూరు , గుండ్రేవుల ప్రాజెక్టులతోసహా అన్ని ప్రాజెక్టులపై జిల్లా నాయకులంతా కలిసి తీర్మాణం చేస్తామన్నారు. త్వరలో కడపలో జరగబోయే మహానాడుకు తరలివెళ్లి విజయవంతం చేయాలన్నారు.

# ఐక్యరాజ్యసమితి ధృవీకరించిన నేపథ్యంలో యోగాకు అత్యధిక ప్రాధాన్యం - కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** మానవ దైనందిన జీవితంలో యోగాకు అత్యధిక ప్రాముఖ్యత ఉన్నట్లు ఐక్యరాజ్యసమితి ధృవీకరించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం యోగా కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చి ప్రభుత్వం సూచించిన కార్యక్రమాలను ముమ్మరంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో యోగాంధ్ర-2025 కార్యక్రమాలపై ఎంపీడీఓలు, తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, స్పెషల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, డీఆర్వో రామునాయక్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ దైనందిన జీవితంలో ఆరోగ్య పరిరక్షణకు యోగ ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన తీసుకుని వస్తూ కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వం సూచించింది. 2014లో ఐక్యరాజ్యసమితి అసెంబ్లీలో జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించేలా తీర్మానం చేయడం జరిగిందన్నారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం జూన్ 21వ తేదీ నుంచి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ఈసంవత్సరం జూన్ 21న అంతర్జాతీయ యోగా కార్యక్రమంలో ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొంటారన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 21వ తేదీ నుంచి ఒక నెల రోజుల పాటు యోగాంధ్ర మాసోత్సవ ప్రారంభ వేడుకను నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లా నుంచి గుర్తించిన యోగ గురువులు, శిక్షకులకు ఢిల్లీలోని మొరార్జీ దేశాయ్ యోగ ఇన్సిట్యూట్ నుంచి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ పొందిన శిక్షకులు మండల స్థాయిలో 200మందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. నాలుగు పర్యాటక ప్రాంతాల్లో కూడా యోగ ఆంధ్రా కార్యక్రమాలు నిర్వహించాలని అందులో శ్రీశైలం దేవస్థానం ప్రాంగణంలో మే 31వ తేదీన , జూన్ 7వ తేదీన మహానంది



యోగాంధ్రపై వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్

దేవస్థానం ప్రాంగణంలో, జూన్ 13వ తేదీన బెలుం గుహల వద్ద, 20వ తేదీన పచ్చర్ల జంగిల్ క్యాంప్‌లో యోగా నిర్వహణ కార్యక్రమాలకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జూన్ 16వ తేదీన 5వేల మంది విద్యార్థులతో యోగ కార్యక్రమం చేపట్టేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కమిషనర్‌ను ఆదేశించారు. జూన్ 8వ తేదీన కూడా 75సంవత్సరాలు పైబడిన వారిని కూడా యోగాంధ్రలో పాల్గొనే చూడాలని సాంఘిక సంక్షేమ, విభిన్న ప్రతిభావంతులు సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు. 26వ తేదీ నుంచి 30వ తేదీ వరకు గ్రామస్థాయిలో యోగాఫర్ ఆల్ కాన్సెప్ట్‌పై పోటీలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. పోటీలో గెలుపొందిన విజేతలను జన్ 2వ తేదీ నుంచి 7వ తేదీ వరకు మండలస్థాయి జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. మండలస్థాయిలో గెలుపొందిన వారు జిల్లాస్థాయిలో జూన్ 9వ తేదీ ఉంచి 14వ తేదీ వరకు కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. జిల్లాస్థాయిలో గెలుపొందిన వారు విశాఖలో ప్రధానమంత్రి పాల్గొనే కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు.

# జూన్ 10న దివ్యాంగుల కోసం మెడికల్ క్యాంప్



వినతులు స్వీకరిస్తున్న ఎంపీ బైరెడ్డి శబరి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** దివ్యాంగుల కోసం జూన్ 10న నంద్యాలలో ఆదునిక కృత్రిమ పరికరాలు అమర్చే మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. గురువారం పట్టణంలోని బొమ్మలసత్రంలో ఎంపీ కార్యాలయంలో ఎంపీ బైరెడ్డి శబరి ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. పోలీస్, రెవెన్యూ, తదితర శాఖల ద్వారా తమ అర్జీలను పరిష్కరించాలని ఎంపీని కోరారు. కొన్ని సమస్యలను అధికారుల దృష్టికి ఫోన్ ద్వారా సంప్రదించి అక్కడికక్కడే పరిష్కారం చూపారు. మరికొన్ని వినతులు అధికారుల ద్వారా దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మాజీ సైనికులు వారి పిల్లల చదువు కోసం కృషి చేస్తానని, దివ్యాంగులకు అవసరమైన పరికరాలు ప్రభుత్వం ద్వారా ఉచితంగా అందజేస్తామని ఎంపీ హామీ ఇచ్చారు. సీనియర్ పాత్రికేయుడు షరీఫ్‌కు ఒక కాలు తొలగించడంతో తమకు సహకరించాలని ఎంపీని కోరారు. ఈమేరకు ఎంపీ బైరెడ్డి శబరి ఆధునిక కృత్రిమ కాలు ఏర్పాటు చేయించి మూడు చక్రాల బ్యాటరీ స్కూటర్ ఇస్తానని హామీ ఇచ్చారు.

# వాట్సప్ వీడియోకు స్పందించిన మంత్రి బి.సి



రోడ్లపై మురికినీరును పరిశీలిస్తున్న మంత్రి బి.సి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె పట్టణంలోని 16వ వార్డులో గురువారంనాడు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి అకస్మిక పర్యటన చేపట్టారు. స్థానిక వీధుల్లో మురుగునీరు నిల్వ ఉండటం ద్వార దుర్వాసన రావడంతోపాటు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వీడియోలు తీసి బోయ నవీన్ అనే వికలాంగ యువకుడు బి.సి జనార్ధన్ రెడ్డికి పంపగా అందుకు స్పందించిన మంత్రి బి.సి అకస్మిక తనిఖీ నిర్వహించడం జరిగింది. మురుగునీరు నిల్వ ఉంటున్న ఆయా కాలనీలలో పర్యటించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను తెలుసుకున్నారు. వీధుల్లో పందులు స్థైరవిహారం చేస్తున్నాయని మురుగునీరు నిల్వ ఉండటంతో ఎంతో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు తెలిపారు. వారం రోజుల్లో ఆయా వీధుల్లో పందులు కనిపించకుండా తగు చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. మనచుట్టూ ఉన్న పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటం వల్ల అంటు వ్యాధులు, విషజ్వరాలు ప్రబలే అవకాశం ఉందని అన్నారు. మురికి నీరు నిల్వ ఉండకుండా తాత్కాలిక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



హనుమాన్ చాలీసా పారాయణం చేస్తున్న బజరంగ్‌దళ్ విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని 4వ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న శ్రీ వీరాం జనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారికి పాలాభిషేకం, కుంకుమార్చన, మహామంగళారతి తదితర పూజ లు నిర్వహించారు. వీకర్ సెక్షన్ కాలనీలోని అధ్యక్షుడు రామానాయుడు, వీరాంజనేయ స్వామి కమిటీ ఆద్వర్యంలో వీరాంజనేయ స్వామి పల్లకి సేవ నిర్వహించారు. ఈ పల్లకి సేవ కార్యక్రమం వీరాంజనేయ స్వామి దేవాలయం నుండి హెబెనెజర్ బాపిస్ట్ చర్చిమీదుగా శ్రీ వెంక టేశ్వర స్వామి గుడి వరకు వెళ్లి తిరిగి వీరాంజనేయ స్వామి గుడి వరకు నిర్వహిం చారు. ఈ పల్లకి సేవలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఫోర్త్ టౌన్ సిఐ మ . దుసుదన్ గౌడ్ ఆద్వర్యంలో పోలీస్ సిబ్బంది పాల్గొని బందోబస్తు నిర్వహించారు.

**హనుమాన్ చాలిసా పారాయణం :** నగరంలోని కల్లూరు మండల పరిధిలో ఉన్న హరిశ్చంద్ర శరీన్ నగర్ లో గురువారం హనుమజ్జయంతి సందర్భంగా శ్రీ సద్గురు త్యాగరాజ సీతారామాలయంలో ఉదయాన్నే సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వాముల వారికి సుప్రభాత సేవ, మహాభిషేకం పంచామృతాభిషేకం, శ్రీరామ అష్టోత్తర శతనామ పుష్పార్చన శ్రీ ఆంజనేయ అష్టోత్తర శతనామ పుష్పార్చన మహా నైవేద్యం, ఆంజనేయ స్వామి వారికి "రజత కవచధారణ" ఆకు పూజ ఆలయం ప్రధానార్చకులు మాళిగి భాను ప్రకాష్ ద్వారా నర్వహాంచారు. అనంతరం బజరంగదళ్ కార్యకర్తలు కలిసి 11 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం భక్తిశ్రద్ధలతో చేశారు. స్వామి వారికి ఇష్టమైన "వడమాల" సమర్పణ చేశారు.అనంతరం మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ఉదయ ప్రసాద్, రంగనాథ్, నాగరాజు,నవీన్ కుమార్,సాయిరామ్, అశోక్,సీను,రవి,నాగేంద్ర, రమణలారీ రమేష్, విశ్వ హిందూ పరిషత్,బజరంగ్ దళ్ కార్యకర్తలు సాయితేజ, కోటి, పవన్,హేమంత్, రాకేష్, రేవంత్,శ్రవణ్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



పల్లకి సేవ నిర్వహిస్తున్న దృశ్యం

సూర్య www.suryaa.com

శుక్రవారం | 23 మే 2025

# ఘనంగా ఆంజనేయ స్వామి జయంతి వేడుకలు





ఆంజనేయ స్వామికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టనంలోనే కాకుండా మండలం లోనిగ్రామాలలో గురువారం హనుమజ్జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా ఆంజనేయస్వామి వారికి అర్చకులు వేకువఘామునేవేదమంత్రాల మధ్య పంచామృతాభిషెకం నిర్వహించారు. అనంతరంఆంజనేయస్వామికిపట్టువస్రాలు, పూలమాలలతో, వడమాలతోప్రత్యేకంగాఅలంకరించిపూజలు నిర్వహించారు. స్వామి వారికి అత్యంత ప్రీతిపాత్రమైన అకుపుజ నిర్వహించారు. పట్టణం లోనే కాకుండా పట్టాన శివారులో వున్న హైవే ఆంజనేయస్వామి ఆలయంలో, పడకండ్ల, నాగిరెడ్డిపల్లె, జంబులదిన్నె, ఓబులంపల్లె,యాదవాడ, చింతకుంట, తదితర గ్రామాలలో వెలసిన ఆంజనేయస్వామిఆలయాలలో హనుమజ్జయంతి వేడుకలు నిర్వహించారు. స్వామికి పూజలు నిర్వహించి పానకము, వడపప్పు నైవేద్యంగా సమర్పించారు.

**ఆకట్టుకున్న శోభాయాత్ర :** ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీ కోదండరామాలయం భజన బృందం, శ్రీ రామదండు భజన సంఘం ఆధ్యర్యంలో నిర్వహించిన హనుమాన్ శోభాయాత్ర పలువురిని ఆకట్టుకుంది. ఆలయంలోని పంచముఖ ఆంజనేయ స్వామికి పూజలు నిర్వహించిన అనంతరం భజన బృందం మహిళలు, పురుషులు కలిసి ఆలయం వద్ద నుండి అర్టిసి బస్టాండు సమీపంలోని ఆంజనేయస్వామి దేవాలయం వద్దకు శ్రీరామ జయ రామ జయ రామ అనే నినాదాలతో శోభాయాత్ర నిర్వహించారు. మధ్యాహ్నం ఆంజనేయ స్వామికి ఆలయాల వద్ద ఆలయ నిర్వాహకులు స్వామి దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు. సాయంత్రం ఆంజనేయ స్వామికి గ్రామ మాడ వీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

# రాష్ట్ర కౌన్సిల్ సమావేశాన్ని విజయవంతం చేయండి

**ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేంద్రప్ప**



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** జూన్ 5 తేదీ విజయవాడలో జరిగే ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కౌన్సిల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షుడు నాగేంద్రప్ప పిలుపు నిచ్చారు. గురువారం స్థానిక రోడ్లు మరియు రహదారులు, నీటి పారుదల శాఖ ప్రభుత్వ కార్యాలయ ఆవరణలో ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర 3వ కౌన్సిల్ సమావేశం గోడ పత్రికను జిల్లా అధ్యక్షులు నాగేంద్రప్ప ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగేంద్రప్ప మాట్లాడుతూ 3వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం జూన్ 5న విజయవాడలో రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్ సూర్యనారాయణ నాయకత్వంలో జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన బకాయిలు,రాయితీలు, పి ఆర్ సి గురించి చర్చించి భవిష్యత్తులో ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలో రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో చర్చించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర కౌన్సిల్ సమావేశానికి నంద్యాల జిల్లా నుండి అధిక సంఖ్యలో అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు తరలివచ్చి సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కౌన్సిల్ సమావేశానికి రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్మరియు ఇతరక్యాబినెట్ మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటుగా ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొంటారు అని తెలిపారు. జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర్, సిటీ కార్యదర్శి శ్రీనివాసులు మరియు సంయుక్త కార్యదర్శి విజయ కుమార్ మరియు నీటి పారుదల శాఖ మరియు ఆర్ అండ్ బి అధికారులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

# యోగాంధ్రకు అందరూ సహకరించాలి..ఎంపీడీవో

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరి పై ఉందని ఎంపీడీవో మణిమంజరి, ఈవోఆర్డీ అనంతశయన అన్నారు. గురువారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని ఎంపీడీవో సమావేశభవనం నందు మండల స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మే 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర గా గుర్తించిందని అందుకు గాను ప్రతి గ్రామంలో యోగా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. అందుకు ఆయా గ్రామాల అధికారులు తమ వంతు కృషి చేయాలన్నారు. త్వరలో ప్రతి మండలం నుంచి ఇద్దరి ఉద్యోగులను ఎంపిక చేసి వారికి యోగా గురించి ట్రైనింగ్ ఇస్తారని వారు వ' మండలాలో ప్రతి గ్రామం నుంచి ఇందరిని ఎంపిక చేసి వారికి యోగా గురించి ట్రైనింగ్ ఇస్తారనివారుగ్రామంలోని ప్రజలచే యోగా కార్యక్రమం నిర్వహించాలని యోగా ద్వార జరిగే లాభాలు వివరించాలని తెలిపారు ఈ కార్యక్రమం అంతా జూన్ 21 లోపు పూర్తి చేయాలన్నారు. చివరిలో మంత్రాలయం 15వేల మందితో యోగా కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో మహుమ్మద్భాషా, ఏపీఎం, ఇతర అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో

# త్రాగునీటి బాటిల్స్ పై ఐఎస్ఐ మార్క్ ఉందా?

(మొదటిపేజి తరువాయి..)

చేయాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం ను ఆదేశించారు.. బస్టాండ్ పరిసరాలలో పరిశుభ్రత లేదని, పారిశుధ్యం మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్టేషన్ మేనేజర్ ను ఆదేశించారు.బస్టాండ్లో ఉన్న డ్రింకింగ్ వాటర్ మరియు కూల్ డ్రింక్ షాపులను పరిశీలించారు. ఏపీఎస్ ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అందుకు అవసరమైన నోట్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్కు ఇవ్వాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎంను ఆదేశించారు.బస్టాండ్లో ఉన్న టాయిలెట్ లను పరిశీలిస్తూ, పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దుర్వాసన రాకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లడంతో పాటు నాఫ్తలిన్ బాల్స్ ఉంచాలని, అదే విధంగా ఇండియన్, వెస్టర్న్ కమోడ్ లు కొత్తవి ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం ను ఆదేశించారు.ప్రయాణికులకు త్రాగునీటి ఇబ్బంది లేకుండా రెండు ప్లాట్ ఫామ్ లకు కలిపి ఒక మినరల్ వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం ను ఆదేశించారు.బస్టాండ్ లో ఉన్న ఉచిత మినరల్ వాటర్ ఛాంబర్ ను పరిశీలిస్తూ ఈ విధంగా అపరిశుభ్రతగా ఉంటే ఏ ప్రయాణికుడూ నీళ్లు తాగరని, కనీసం ట్యాప్ లు కూడా సరిగ్గా లేవని, వీటిని సరైన రీతిలో నిర్వహణ చేసే విధంగా చర్యలు తీసుకోవాలనికలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీఆర్ఎంను, ఈఈనిఆదేశించారు. బస్టాండ్ ప్లాట్ ఫామ్ లో పైకప్పు పెచ్చులు ఊడడం గమనించిన కలెక్టర్ వాటిని వెంటనే మరమ్మతులు చేయించాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఈఈ ని ఆదేశించారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, ఆర్టీసీ రీజనల్ మేనేజర్ శ్రీనివాసరావు , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటాచలం, కర్నూలు బస్టాండ్ మేనేజర్ కాంచనలత , అర్బన్ తహసిల్దార్ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



బస్టాండ్లో బాత్రూంలను కలెక్టర్ పరిశీలిస్తున్న దృశ్యం

## యోగాంధ్ర పై అవగాహన సదస్సు..ఎంపీడీవో విశ్వమోహన్



**తుగ్గలి,మేజర్ న్యూస్:** యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పటిష్ట ప్రణాళికతో సిద్ధం కావాలని తుగ్గలి మండలం అభివృద్ధి అధికారి విశ్వమోహన్ అధికారులకు ఆదేశించారు.తుగ్గలి ఎంపీడీవో కార్యాలయంలో గురువారం వివిధ శాఖల అధికారులతో యోగ మాసం పై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 21 నుండి జూన్21వ తేదీ వరకు నెల రోజులు పాటు యోగ మాసంగా పాటిస్తూ యోగా సాధన పై గ్రామస్థాయివరకు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు. విద్యార్థులు, యువతి,యువకులు ప్రజలు రిజిస్ట్రేషన్ చేసుకునిఈ కార్యక్ర మంలో భాగ్యస్వామ్యం చేస్తామని తెలిపారు,నెల రోజులు పాటు జరిగే యోగాంధ్ర జయప్ర దం చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులు సూచించారు.ఈ సమావేశానికి హాజరైన తహశీల్దార్ రమాదేవి, డిప్యూటీ ఎంపీడీవో శ్రీహరి, ఏవో భాషా, ఏపీవో హేమ సుందర్, ఏపిఎం రాధాకృష్ణ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు అంబిక, త్రివేణి,హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసు లు, జూనియర్ అసిస్టెంట్, రాంబ్రహ్మం, హెల్త్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి ఉత్సవాలలో పత్తికొండ ఎమ్మెల్యే

**వెల్దుర్తి లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు**



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న పత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యాం బాబు

**వెల్దుర్తి, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణ సమీపంలోని కర్నూల్ రోడ్డులో 44వ జాతీయ రహదారి ప్రక్కన గల 501 అడుగుల శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కేఈ. శ్యాంబాబు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. చెరుకులపాడు చిన్న రామాంజనేయులు ఎమ్మెల్యేకు దృశ్యాలువులతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి నాయకులు బొమ్మిరెడ్డిపల్లి సుబ్బారాయుడు, మాజీ ఎంపీపీ ఎల్ ఈ.జ్ఞానేశ్వర్ గౌడ్, టిడిపి అధ్యక్షులు టి. బలరాం గౌడ్, బొమ్మన రమాకాంత్ రెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు సుధాకర్ గౌడ్, రామళ్లకోట రామకృష్ణ ఆచారి, సూదేపల్లె జయ రాముడు,రామస్వామి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే కఠిన చర్యలు



**కృష్ణగిరి,మేజర్న్యూస్ :** గ్రామాలలోని శాంతి భద్రతలకు విఘాతం కల్గించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని కృష్ణగిరి ఎస్సై కె.మల్లికార్జున హెచ్చరించారు. మండల పరిధిలోని చిట్యాల గ్రామంలో గురువారం సాయంత్రం ఎస్సై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన బాల్య వివాహాలను అరికట్టాలని సూచించారు.అలాగే మహిళల పై జరిగే నేరాలను అరికట్టాలని సూచించారు.హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని,హెల్మెట్ దరించకపోతే జరిగే ప్రమాదాల గురించి వివరించారు.గ్రామాలలో క లిసిమెలిసి జీవించాలని గొడవలకు పాల్పడకూడ దని అలాంటి వారి పై కఠినచర్యలు ఈసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై మల్లికార్జున ,పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆధ్మాత్మికం.. వీరహనుమాన్ శోభాయాత్ర కడు శోభాయామానం

(మొదటిపేజి తరువాయి..)

వెంకటసుబ్బయ్యతో పాటు శివయోగేంద్రత సరస్వతి స్వామి హాజరుకాగా ముఖ్య అతిథిగా నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మార్కెట్ యార్డులో జరిగిన సమావేశంలో ఎంపీ బైరెడ్డి శబరి, విష్ణువర్ధన్రెడ్డి, శివయోగేంద్ర స్వామి, మౌలీశ్వరరెడ్డిలు మాట్లాడుతూ హిందువులంతా ఒక్కటిగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని ప్రతి ఒక్కరు దేశభక్తిని పెంచుకుని భరతమాతను రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం శోభాయాత్రను ప్రారంభించారు. శోభాయాత్ర టెక్కె మార్కెట్ నుంచి దాదాపు పదివేల మందితో చిన్నారులు, పెద్దలు, యువకులు కేరింతలతో, మహిళల కోలాటాలు, నృత్య ప్రదర్శనలు, వేషధారణలతో ఒక్కసారిగా నంద్యాల పట్టణం కాషాయ రంగులతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. డిజెలతో వీధులన్నీ హోరెత్తించగా వీరహనుమాన్ పాటలతో యువకులు డ్యాన్సులు చేశారు. ఎంతో ఉత్సాహంగా సాగిన శోభాయాత్ర నభూతో నభవిష్యతి అన్న చందంగా జరగడం అందరిలో ఉత్సాహాన్ని నింపింది. జై శ్రీరామ్...జై హనుమాన్ అంటూ మహిళలు, చిన్నారులు, యువకులు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీకి వీధుల్లో మహిళలు పూలవర్షం కురిపించారు.




నంద్యాల మార్కెట్ యార్డులో జరిగిన శోభాయాత్ర సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ బైరెడ్డి శబరి

# సీఎం,డిప్యూటీ సీఎంకు కృతజ్ఞతలు

## సీఎం,డిప్యూటీ సీఎం చిత్రపటాలకు రేషన్ డీలర్ల పాలాభిషేకం



**పాములపాడు మేజర్ న్యూస్:** రేషన్ వాహనాలను రద్దు చేసి మళ్లీ చౌక ధరల దుకాణాల ద్వారా సరుకులు పంపిణీ చేయాలన్న ప్రభుత్వ నిర్ణయంపై రేషన్ డీలర్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాములపాడు తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నాదెళ్ల మనోహర్, నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్త జయసూర్యల ఫోటోలకు పాలాభిషేకం చేశారు అనంతరం తహసిల్దార్ సుభద్రమ్మ కు సిబ్బందికి స్వీట్లు పంచిపెట్టారు . 'గత ప్రభుత్వం డోర్ డెలివరీ పేరుతో అనాలోచితంగా తెచ్చిన రేషన్ వాహనాల వల్ల ఆర్థిక భారంతోపాటు అనేక సమస్యలు ఉత్పన్నమయ్యాయి. ఇప్పుడు వాటిని రద్దు చేసి తిరిగి రేషన్ షాపుల ద్వారా సరుకుల పంపిణీ చేయాలనే నిర్ణయంతో డీలర్ల వ్యవస్థపై సీఎం నమ్మకం ఉంచారంటూ ధన్యవాదాలు తెలిపారు. డీలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నాగ భూషణరావు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం



సిఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవణ్ కళ్యాణ్ చిత్రపటాలకు ఆళ్లగడ్డ రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో గురువారం పాలాభిషేకం నిర్వహించారు. ఆళ్లగడ్డ రేషన్ డీలర్ల సంఘం వారు అందరు కలిసి ర్యాలీగా తహసీల్దార్ జ్యోతి రత్నకుమారి వద్దకు వెళ్లి డీలర్ల వ్యవస్తను పునరిద్దరిస్తూ ముఖ్యమంత్రి చంద్రబా బునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవణ్ కళ్యాణ్ లు తీసుకున్న నిర్ణయం పై హర్షం వ్యక్తం వ్యక్తం చేస్తూ కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు మజీద్, బైసాని ప్రసాద్ తదిర డీలర్లు పాల్గొన్నారు.

# అర్హులైన కౌలు రైతులకు హక్కు పత్రాలు


అవగాహన కల్పిస్తున్న ఏఓ

**చాగలమర్రి , మేజర్ న్యూస్ :** మండలంలో అర్హులైన కౌలు రైతులకు పంట సాగుదారుల హక్కు పత్రాలను అందజేస్తామని వ్యవసాయాధికారి రంగనేతాజీ తెలిపారు. గురువారం మండలంలోని నేలంపాడు, పెద్దబోధనంగ్రామాలలో వ్యవసాయాధికారి అధ్యక్షతన పంట సాగుదారుల హక్కు పత్రాలపై భూ యజమానులు, కౌలు రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హక్కు పత్రాల ద్వారా కౌలు రైతులందరికి ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పంటల బీమా, ఇన్‌పుట్‌సబ్సిడీ, కనీసమద్దతుధర,వ్యవసాయ శాఖ ద్వారా అందించి రాయితీలు వర్తిస్తాయన్నారు. అర్హులైన కౌలు రైతులందరూ వీఆర్వో, వీఏఏలను సంప్రదించి పంట సాగు పత్రాలను పొందాలన్నారు. గ్రామంలోని వీఏఏలు, కౌలు రైతులు, భూ యజమానులు పాల్గొన్నారు.

# చెక్‌పోస్టులలో నిఘా పెంచి అక్రమ మద్యంకు అడ్డుకట్ట వేయాలి

(మొదటి పేజి తరువాయి)

కమీషనర్ కర్నూలు డిపిఈఓ మరియు ఏఈఎస్‌లతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని నాటుసారా, సుంకం చెల్లించని అక్రమ మద్యం, గంజాయిని అరికట్టడంలో తీసుకోవాల్సిన చర్యలు మరియు వీటిపై నమోదు చేసిన కేసుల పురోగతిపై సమీక్షించి నవోదయం పకడ్బందీగా నిర్వహించి కర్నూలును సారా రహిత జిల్లాగా ప్రకటించడానికి అందరు కృషి చేయాలని తెలియజేశారు. అలాగే జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి కార్యాలయం కంట్రోల్ రూం నుండి బార్డర్ చెక్‌పోస్టుల పనితీరును పరిశీలించారు. అలాగే రీజనల్ ఎక్సైజ్ లేబొరేటరీను అందులోని పరికరాలను పరిశీలించి ల్యాబ్ పనితీరును సమీక్షించారు. రిపోర్టులు తయారైన వెంటనే సంబంధిత స్టేషన్లకు స్పెషల్ మేసింజర్ల ద్వారా పంపాలన్నారు. జిల్లా కార్యాలయ ఆవరణం మొత్తం కలియ తిరిగి ఎక్సైజ్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం మాధవరం చెక్‌పోస్టును ఆకస్మిక తనిఖీ చేశారు. డైరెక్టర్ వెనుక డిప్యూటీ కమీషనర్ శ్రీదేవి, అసిస్టెంట్ కమీషనర్ హనుమంతరావు, జిల్లా ఎక్సైజ్ అధికారి సుధీర్ బాబు, ఏఈఎస్‌లు రాజశేఖర్‌గౌడ్, రామక్రిష్ణరెడ్డి, సిఐలు రాజేంద్ర ప్రసాద్, జయరాం నాయుడు, చంద్రహాస్‌లు పాల్గొన్నారు.

# రైలు కింద పడి గుర్తుతెలియనివ్యక్తి ఆత్మహత్య


మృతిచెందిన గుర్తుతెలియని వ్యక్తి

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని రైల్వే స్టేషన్ పరిధిలో డోన్ వైపు వెళ్లే రైల్వే ప్లాట్ ఫారం మీద గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన రైల్వే పోలీసులు తెలిపారు. గురువారం గుర్తుతెలియని వ్యక్తి ఎవరో రైల్వే స్టేషన్ పరిధిలో పడి చనిపోయాడని సూపరింటెండెంట్ రమేష్ తెలిపిన సమాచారం మేరకు అక్కడికి వెళ్లి ఆ శవాన్ని అక్కడి నుండి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుడు తెలుపు రంగు ఫుల్ హ్యాండ్స్ షర్ట్, కాషాయం రంగు టవాల్ వేసుకున్నాడని, కుడిభుజం కాలర్ బోన్ పక్కన ఒక పుట్టుమచ్చ, కుడి మోచేతి కింద ఒక పుట్టుమచ్చ, ఎడమ చేతిపైన ఓం సింబల్ ఉందన్నారు. ఎవరికైనా మృతుడి వివరాలు తెలిస్తే కర్నూలు ఆర్‌పిఎస్ ఇంచార్జ్ బింధుమాదవి 9030481295, ఆర్‌పిఎస్ డిసి మాధవస్వామి 9441802327లకు సమాచారం ఇవ్వాలన్నారు.

# ఘనంగా మూడురాళ్ళపల్లెలో హనుమాన్ జయంతి వేడుకలు



**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన చాగలమర్రి నుండి మూడురాళ్ళపల్లె గ్రామానికి వెళ్ళే మార్గ మధ్యమంలోని నిలువు బండ వద్ద వెలసిన అంబాపురం శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహం వద్ద గురువారం హనుమాన్ జయంతి వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉభయదారులు పానుగంటి మురళీధర్ ధర్మపత్ని సుబ్బలక్ష్మీల ఆధ్వర్యంలో, వేద పండితులు మారుతి ప్రసాద్ వేద మంత్రోచ్చారణలతో ఉదయం గణపతి పూజ, పుణ్య: వాచనం, పురషసూక్త, అభయాంజనేయ అభిషేకం, పతాక ఆవిష్కరణ, తీర్థ ప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. వేలాదిగా తరలి వచ్చిన భక్తులకు ఆలయ కమిటి, మూడురాళ్ళపల్లె గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గోడిగనూరు గ్రామానికి చెందిన గురువులు చందూ రహీంల ఆధ్వర్యంలో విద్యార్థులచే కోలాటం సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ చిన్నారుల కోలాటం అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు ఎం.చంటి, నరసింహ్మారెడ్డి, కోట్టం మద్దిలేటి, కె.నరసింహ్మారెడ్డి, రామానరసింహారెడ్డి, టి.శేఖర్రెడ్డి, రవిచంద్రశేఖర్రెడ్డి తదితరులు పాల్గోన్నారు.



# మండలంలోని వివిధ గ్రామాలలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**తుగ్గలి ,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన తుగ్గలి పగిడిరాయి జొన్నగిరి శభాష్ పురం తదితర గ్రామాలతో పాటు వివిధ గ్రామాలలో గురువారం అనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలం పరిధిలోని పగిడిరాయిలో వెలిసిన ఆంజనేయస్వామి దేవాలయంలో టిడిపి నాయకులు ఈశ్వర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి సర్పంచ్ గౌరవ సలహాదారు హనుమ ంతు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా


పూజ నిర్వహిస్తున్న టిడిపి నాయకులు ఈశ్వర్ రెడ్డి

మండల కేంద్రంలో నిలిచిన కృష్ణాపురం ఆంజనేయస్వామి దేవాలయం లో ఆంజనేయస్వామికి పూజారి వద్ల ప్రహల్లాద ప్రత్యేక పూజలు నిర్వహించారు. తుగ్గలి మండలం జొన్నగిరి గ్రామంలో వెలిసిన ఆంజనేయ స్వామి దేవాలయంలో జడ్పిటిసి పులికొండ నాయక్, సొసైటీ సీఈవో గిడ్డయ్య, రామాంజనేయులు ప్రత్యే క పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం తుగ్గలి జొన్నగిరి, పగిడి రాయి గ్రామాలలో రథోత్సవము కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో నిర్వహించారు. నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి


ప్రజలతో మాట్లాడుతున్న సీఐ విజయభాస్కర్

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** ఇటీవల పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల గ్రామీణా ప్రాంతాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గోనె గండ్ల సీఐ విజయభాస్కర్ అన్నారు. కులు మాల గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. ప్రజలతో పోలీసు చట్టాలు, కోర్టు న్యాయం పట్ల అవగహన కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో మాట్లాడారు. వారి సమస్యలు అడిగితెలుసుకున్నారు. సీఐ మాట్లాడుతూ గ్రామాలలో కొంతమంది ఘర్షణలు లేపేందుకు చూస్తేంటారు వారి మాటలు నమ్మరాదన్నారు. గ్రామాలాలో అసాంఘిక కార్య క్రమాలు జరుగుతూ ఉంటే వాటిని మా దృష్టికి తీసుకురావాలన్ని గ్రామాలస్థుల కు సూచించారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు అడ్రస్ గోప్యంగా ఉంచుతామన్నారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్ధించే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామంలో సీసీ కెమరాలు ఏర్పాటు చేసుకో వాలిని ఇందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ద్విచక్రవాహనాలలో ప్రయాణిం చే సమయంలో తప్పక రోడ్డు జాగ్రత్తలను పాటించాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. ఇటీవల సైబర్ క్రైమ్స్ పెరుగుతున్నాయని వాటి పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని కోరారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మధ్యలో నిలిచిపోయిన గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి


గృహ లబ్ధిదారులతో హౌసింగ్ ఏఈ

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలంలో హౌసింగ్ అధికారులు లబ్ధిదారులతో ప్రత్యేక కలసి మాట్లాడారు.ఇండ్ల నిర్మాణాలు మధ్యలో నిలిచిపోయిన గృహ నిర్మాణలను వేగవంతం చేయాలనీ ప్రభుత్వం ఆదేశించించారు. అందులో భాగంగా జిల్లా ఉన్నతధికారుల ఆదేశాల నేపథ్యంలో మండల హౌసింగ్ అధికారులు గురువారం మండలపరిధిలోని కంబదహాల్ గ్రామంలో పర్యటించి నిర్మాణ దశలో ఉండి నిలిచిపోయిన గృహ నిర్మాణ లబ్ధిదారులతో మాట్లాడారు.గృహ నిర్మాణాలకు కూటమి ప్రభుత్వం అదనపు సాయం కింద రూ.50000/-అందిస్తుందని ఈ అవకాశాన్ని గృహ నిర్మాణ లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని వీలైనంత త్వరగా గృహ నిర్మాణాలు చెప్పటాలని సూచించారు.ఈ సందర్భంగా ఏఈ. సుమంత్ మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన పక్క గృహల నిర్మాణలు ప్రభుత్వం చిత్తశుద్ధితో గత ప్రభుత్వం అందించిన లక్ష ఏనాబై వేల రూపాయలకు అదనంగా యాభై వేల రూపాయలు లబ్ధిదారులు ఖాతాలో జమ చేస్తుందని లబ్ధిదారులకు వివరించడం జరిగిందని తెలిపారు. ఇంటి నిర్మాణం వ్యయం భారం కావడం మెటీరియల్ ధరలు పెరగడం నిర్మాణ ఖర్చులు పెరగడంతో ఇంటి నిర్మాణాలు చేపట్టాలెమని అందుకు ప్రభుత్వం ఇంటి నిర్మాణలకు 5లక్షలకు పెంచి ఆడుకోవాలనిలబ్ధిదారులుకొరరన్నారు. హౌసింగ్ ఏఈ. సుమంత్, వర్క్ ఇన్స్పెక్టర్ రంగన్న, గ్రామ సచివాలయం ఇంజినిరింగ్ అసిస్టెంట్ మాధురి తదితరులు పాల్గొన్నారు.

# సిఎం ఫ్లెక్సీకి డీలర్లు పాలాభిషేకం

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ఎన్నో సంవత్సరాలుగా ప్రజా పంపిణీ వ్యవస్థలో కొనసాగుతున్న ఎండియులను తొలగించడం వల్ల తమకు న్యాయం జరిగిందని కర్నూలు డీలర్లు సిఎం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. గురువారం స్థానిక ఫన్ అండ్ ఫుడ్ హోటల్ దగ్గర రేషన్ షాపు డీలర్ల నగర అధ్యక్షుడు రవి, మాజీ అధ్యక్షుడు లక్ష్మన్నల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎండియులను ఏర్పాటు చేసి ఇంటింటికి బియ్యం అందిస్తామని వాహనాలు పెట్టిన ప్రభుత్వం రేషన్ మాఫియాకు నిలయంగా మారడంతో అది గమనించిన సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌లు వాహనాలు రద్దు చేయడం వల్ల తమకు ఎంతో న్యాయం జరిగిందని వారన్నారు. సుజీత్, బాషా, రామయ్య, శ్రీనివాసులు, ఫరూఖ్‌తో పాటు మరో 8మంది డీలర్లు తదితరులున్నారు.



సూర్య



# వికటించిన ఆర్.ఎం.పి వైద్యం



మృతి చెందిన సుబ్బలక్ష్మమ్మ

**- పంటినొప్పికి వైద్యం చేస్తే ప్రాణమే పోయింది**

**సంజామలమేజర్,న్యూస్ః** సంజామల మండలం ఎగ్గోని కొత్తపేట గ్రామానికి చెందిన సుబ్బలక్ష్మమ్మ (52) బుధవారం సాయంత్రం 7గంటల సమయంలో పంటినొప్పితో బాధపడుతూ సమీప సంజామల మండల కేంద్రంలోని ఆరోగ్య వైద్యుడు దస్తగిరి వద్దకు వెళ్లింది. అక్కడ ఆర్.ఎం.పి వైద్యుడు ఇంజెక్షన్ వేస్తానని చెప్పడంతో మక్కికి మహిళ వేయాలని చెప్పినా ఈ ఇంజక్షన్ నరానికి వేయాలని ఏమి కాదని ఆర్.ఎం.పి వైద్యుడు నరానికి ఇంజక్షన్ వేశాడు. వెంటనే మూర్ఛ వచ్చి మహిళ పడిపోయింది. మహిళ వెంట వచ్చి ఆమె కుమారుడు బాలక్రిష్ణ ఆందోళన చెందగా ఇంజెక్షన్ వల్ల మొబ్బు వచ్చి ఉంటుందని ఆర్.ఎం.పి వైద్యుడు అతనితో చెప్పాడు. అయితే ఆ మహిళ నోటి నుండి నురగ వస్తూ అచేతనంగా ఉండటంతో ఆర్.ఎం.పి వైద్యుడు గుట్టుగా అంబులెన్స్‌కు ఫోన్ చేశాడు. వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లాలని చెప్పడంతో హుటాహుటిన కోవెలకుంట్ల ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా అప్పటికే మృతి చెందిందని డాక్టర్లు చెప్పారు. దీంతో బాధితులు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. భర్త బుర్ర బాలస్వామి, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ రమణయ్య తెలిపారు. పోస్టుమార్టం చేయించి పరీక్షల నిమిత్తం ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపినట్లు తెలిపారు. ఇది ఇలా ఉండగా గతంలో కూడా ఈ ఆర్.ఎం.పి చేసిన వైద్యము పలువురికి వికటించిన సందర్భాలు ఉన్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. మహిళ మృతికి కారణమైన ఆర్.ఎం.పి వైద్యుడు దస్తగిరిపై కఠిన చర్యలు తీసుకొని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని మృతురాలి కుటుంబ సభ్యులు, స్థానికులు కోరుతున్నారు.

# కురువలు అన్ని రంగాల్లో రాణించాలి

**- ఎంపి బస్తిపాటి నాగరాజు**



మాట్లాడుతున్న ఎంపి బస్తిపాటి నాగరాజు



బహుమతులు అందచేస్తున్న దృశ్యం

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** కురువలు అన్ని రంగాల్లో రాణించాలని కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు అన్నారు. గురువారం నగరంలోని జిల్లా పరిషత్ ఆవరణలో ఎంపిపి హాల్ నందు కురువ విద్యార్థిని, విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు 135మందికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రధాన కార్యదర్శి ఎం.కె రంగస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపి నాగరాజు, జిల్లా అధ్యక్షుడు పత్తికొండ శ్రీనివాసులు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుడిసె శివన్న, సెట్కూరు సిఈఓ వేణుగోపాల్, కల్లూరు తహశీల్దార్ ఆంజనేయులు, అమిలియో లక్ష్మి ప్రసాద్, చాపెలు పాల్గొని విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు, జ్ఞాపిక, సర్టిఫికేట్,నగదు అందచేశారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ ఇంతమంది విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు తమ చదువును ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఒకప్పటి గొర్రెల కాపరులుగా కాకుండ విద్యావేత్తలుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. దేశం గర్వించే విధంగా విద్యను అభ్యసించాలని కోరారు. ఐక్యంగా ఉండాలని పిల్లలను చదివించాలని ఐక్యమత్యంతో ఉంటే అన్ని సాధించుకుంటారని ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ సమావేశంలో భాను శంకర్, రాజశేఖర్, గడ్డం రామకృష్ణ, సిద్రా సత్యనారాయణమ్మ, కర్నూలు జిల్లా కురువ సంఘం ఉపాధ్యక్షులు పెద్దపాడు ధనుంజయ, తిమ్మాపురం ఉరుకుందు, కత్తి శంకర్, వెంకటేశ్వర్లు, కోశాధికారి కెసి నాగన్న, మహిళా సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీలీలమ్మ, అనితమ్మ, గౌరవ సలహాదారులు కె కిష్టన్న, పాల సుంకన్న, బిసి తిరుపాల్, వెంకటేశ్వర్లు, రేమట సర్పంచ్ వెంకన్న, అంపయ్య, పెద్దపాడు పుల్లన్న, నాగేంద్ర, ఎల్లయ్య, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# బండిగూటాలు,కారంపొడితో.. ఇరువర్గాలు దాడి

- పొలం విషయం పై దాయాదులు ఘర్షణ
- కోర్టు ఆదేశాలు ధిక్కరణ
- నువ్వా..నేనా.. అనే విధంగా ఘర్షణ
- పొలంలో అరుపులు కేకలు
- ఇరువర్గాల పై కేసు నమోదు





**కోసిగి మేజర్ న్యూస్:** ఎన్నో సంవత్సరాల నుండి ఒకరికొకరు పొలాలు విషయంలో ఘర్షణలు, గొడవలు, హత్యలు జరుగుతూనే ఉన్నాయి. దీనిలో బాగంగా కందుకూరు గ్రామంలో పొలం విషయంపై దాయాదుల మధ్య గురువారం పెద్ద ఘర్షణ చోటుచేసుకుంది. దీనితో ఇరువర్గాలు అయిన గుడ్ల ఉసేని, గుడ్ల అయ్యన్న అనే రెండు వర్గాలుకు చెందినవారు బండిగుటాలు, కారంపొడ్లతో ఒకరిపై ఒకరు దాడులుచేసుకొని గాయాలు గురయ్యారు. గుడ్ల ఉసేని, గుడ్ల అయ్యన్న అనే రెండు వర్గాలుకు చెందినవారు 352అ+ఆ అనే సర్వే నెంబర్‌లో 17ఎకరాల 20సెంట్ల పొలంకు 2007సంవత్సరం నుండి ఇప్పటివరకు గొడవ పడుతూనే ఉన్నారు. అయితే ఇరువర్గాలు కోర్టును ఆశ్రయించడం జరిగింది. కోర్టులో గుడ్ల అయ్యన్నకు అనుకూలంగా తీర్పు రావడంతో పొలంలో సాగుచేసుకుంటూ ఉన్నారు. కొన్ని సంవత్సరాలు ఇరువర్గాలు ఘర్షణలకు పాల్పడకుండా అంతర్గతంగా వర్గపోరు నడుస్తుంది. అయితే ప్రభుత్వాలు మారడంతో మళ్ళీ ఈ పొలం సమస్య చెలరేగింది. ఈ విషయంపై ఒకవర్గం జిల్లా కలెక్టర్, ఎస్పిలను సంప్రదించడంతో వారు స్పందించి కిందిస్థాయి అధికారులకు విచారణ చేసి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. కోర్టు ఆదేశం ఉన్న వర్గానికి అనుకూలంగా రావడంతో వేరే వర్గం మళ్ళీ రెచ్చిపోయి వారంరోజుల నుండి మాటల యుద్ధం నుడుస్తుంది. అయితే గురువారం ఉసేని వర్గానికి చెందినవారు పొలంలో దిగడానికి ప్రయత్నించగా అయ్యన్నవర్గం తిరిగి దాడులు చేసుకోవడం జరిగింది. ఈ దాడుల్లో బండిగూటాలు, కారంపొడ్లతో దాడులు చేసుకొని గాయాలకు గురయ్యారు. దీనితో పోలీసులు ఉసేని వర్గం నుండి 12మందిని, అయ్యన్న వర్గం నుండి 12మందిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## హై కోర్టు జడ్జిని కలిసిన జిల్లా కలెక్టర్



**కర్నూలు, మేజర్ న్యూస్ :** లికర్నూలు కు వచ్చిన హైకోర్టు జడ్జి జస్టిస్ ఎ.హరిహరనాథ శర్మ జిల్లా కలెక్టర్ రంజిత్ బాష మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్ప గుచ్చాన్ని అందించి స్వాగతం పలికారు. ఆర్డీవో సందీప్ కుమార్ ఆయనతో వున్నారు.

## మాధవరం చెక్‌పోస్టును ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డైరెక్టర్ ఆకస్మిక తనిఖీ




**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మాధవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని మాధవరం ఎక్సైజ్ చెక్ పోస్టును డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్‌మెంట్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చెక్‌పోస్టులను సందర్శించి రికార్డులను, సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పొరుగు రాష్ట్రమైన కర్ణాటక మద్యం అక్రమంగా తరలించకుండా సిబ్బంది జాగ్రత్తగా తనిఖీలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు డిప్యూటీ కమీషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ పోతుల శ్రీదేవి, అసిస్టెంట్ కమీషనర్ హనుమంత రావు, కర్నూలు జిల్లా ఎక్సైజ్ సూపరింటిండెంట్ సుధీర్ బాబు, ఎమ్మిగనూరు ఎఎస్‌పి రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తీర్మాణాల పై సీఈవో విచారణ



విచారణ చేస్తున్న జిల్లా పరిషత్ సీఈవో

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్ల మండల పరిషత్ కార్యాలయానికి జిల్లా పరిషత్ సీఈవో నాసరరెడ్డి గురువారం విచారణ చేపట్టారు. మండల నిధుల విషయమై ఎంపీపీకి తెలియకుండానే రికార్డులలో తీర్మాణం చేయకుండానే చేసినట్లు చూపించడం పట్ల మండల ఎంపీపీ భీమిరెడ్డి రమాదేవి జిల్లా పరిషత్ సీఈవోకు వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఎంపీడీవో, ఎంపీపీ ఫిర్యాదులను స్వీకరించిన సీఈవో రెండింటిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి జిల్లా కలెక్టర్‌కు నివేదిక అందించడం జరుగుతుందని సీఈవో తెలిపారు.

## శ్రీలక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న ఎంపీ

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**నంద్యాల రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న ఎంఎస్‌నగర్ శ్రీలక్ష్మి ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో 15వ వార్షికోత్సవ ఉత్సవంలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పాల్గొని పూజలు చేశారు. గురువారం ఎంపీ బైరెడ్డి శబరికి ఆలయ అర్చకులు వేదమంత్రాలతో స్వాగతం పలికారు ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌రాజు, గంగాధర్, నవీన్, సతీష్, కల్యాణ్, పాల్గొన్నారు.



శ్రీలక్ష్మి ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయం పూజల్లో పాల్గొన ఎంపీ బైరెడ్డి శబరి